

# వంటొచ్చిన మొగాడు

## భమిడిపాటి రామగోపాలం

రఘురామారావుగారింటికి పెళ్ళికి వెళ్ళాను. మా సూపరెన్టెంటుగారి తమ్ముడికి వారి అమ్మాయి నిచ్చేరన్న మాట. అక్కడ కనపడింది కళ. ఆవిడ నాకు కాలేజ్ మేట్.

కొన్ని కారణాలవల్ల ఆవిడంటే నాకు యిష్టంలేదు. అందుచేత గమనించిన్నీ మాట్లాడలేదు, నేను. బాగా పొడుగైంది కళ. కొంచెం ఒళ్ళు చేసింది. ఇద్దరు పిల్లలు కనబడుతున్నారు. పిల్లల్ని చూస్తేమాత్రం ఆవిడమీద నాకున్న కోపాన్ని పక్కకి నెట్టేసి ఆవిణ్ణి పలకరింతామన్నంత టెంప్టేషన్ కలుగుతోంది.

అలాగే రెండురోజులు గడిపేశాను.

హడావుడి అయిపోయాక, ఆవిడ భర్తకాబోలు ఆయన, అప్పుడే మా బృందం చేస్తున్న వృథా చర్చలో మాట కలుపుతున్నాడు. ఇంతలో యీవిడ ఆ పక్కనుంచి వెళుతూంటే, "కళా! ఎవర్నేనా పంపి అమృతాంజనం తెప్పించూ!" అన్నాడు. ఆవిడ యిటు తిరిగి చూడ్డంలో మా యిద్దరిచూపులూ కలిశాయి.

అప్రయత్నంగా "మీరు—?" అన్నాను.

"ఓహో! రామదాసుగారా? నమస్కారమండీ. రెండు రోజుల్నుంచీ చూస్తున్నాను—ఎవరోలే, మనిషిని పోలిన మనిషి ఉండరా అని ఊరుకున్నాను" అంది, తన మామూలు ధోరణిలో.

ఎవరోలే—అని ఊరుకుందిట! పొగరేమా తగ్గలేదు—అనుకున్నాను.

మొగుడికి ఇంట్రడ్యూస్ చేసింది. ఆయన నాగార్జునసాగర్‌లో ఏదో ఇంజనీర్‌ట. కొంతసేపు అక్కడేనిలబడి అన్నీ భోగట్టాచేసింది కళ. ప్రగల్భం ప్రహ్లాదనంగానే వుండిపోయింది...... మిస్చీవస్‌గా నవ్వుతూ "మీ ఫ్రెండ్‌గారెక్కడున్నారు?— వంటొచ్చిన మొగాడు!" అని అడిగేసింది; ఏదో సరదాకి నవ్వుతున్నాన్లే అని తేల్చేస్తూ.

"వంటొచ్చిన మొగాడెవరంటే డోమ్—ఎప్పుడూ చెప్పేరేకాదు!" అని మిత్రబృందం నన్ను రెచ్చగొట్టారు. నా మనస్సులో ఉడుకుమోత్తనం, పైకి చిరునవ్వూ వొచ్చాయి. నవ్వక పోడం స్పోర్ట్ కాదు. నవ్వడం మానవత్వంకాదు. అలాటి సన్నివేశం అది.

కళని చూడగానే రామనాథం జ్ఞాపకాని కొస్తాడు. క్లుప్తంగా చెప్పాలంటే రామనాథం "పూర్‌ఫెలో."

అతనూ నేనూ కలిసి పి. ఆర్. కాలేజీలో నాలుగేళ్లు చదువుకున్నాం. అతనిది అమలాపురం, మాది గన్నవరం. ఎలా కలిసేమో చెప్పటం కష్టం; కాని, కలిసినరోజునించీ ఒక్కటైపోయాం. హొటళ్ళకి, హాస్టళ్ళకి డబ్బు తగలెయ్యొద్దు; మనం చక్కగా వండేసుకుందాం అని అత నన్నప్పుడు నాకు చాలా భయంవేసింది.

కాని, నేనుమాత్రం నాలుగేళ్ళలోనూ ఒక్కపూటకూడా వంట చెయ్యలేదు. అక్షరాలా నాలుగేళ్ళూ అతనే స్వహస్తాలతో వండి పెట్టాడు...... ఎప్పుడేనా ప్రాక్టికల్ క్లాసుకి పొద్దున్నే ఏడింటికి అతను కాలేజీకి వెళ్ళిపోతే టిఫిన్ తినడానికి హొటల్‌కి వెళితే, అయ్యరుచెట్నీ తినడానికి ఏడుపొచ్చేది. సెలవులకి పదిహేనురోజులు ఇంటికొచ్చేసి తల్లి చేతివంట తింటున్నా కూడా రామనాథం వంటకోసం

నాలుక వాచిపోయి ఉండేది; అంత చక్కగా రుచికరంగా చేసేవాడు.

స్టూడెంట్స్ వండుకుంటే ఏముంటుంది మహా, వేపుడుముక్కలూ ఉడికీ ఉడకని అన్నమేకదా అనుకుంటున్నారేమో—మేం ఉండేది మల్లాదివారి దేవిడీలో. మా రామనాధం రుబ్బురాయీ, సన్నికల్లూ, మూడురకాల నూరుడురాళ్ళు అన్నీ ఆ రాసరి రూమ్‌లోకి రవాణా చేయించాడు. ఉల్లి, మెంతి, మసాలా, పచ్చికారం పెట్టిన కూరలు—వేపుడు, కాల్పుడు, ఉడకబెట్టిన, నానేసిన పచ్చళ్ళు—దోసకాయ, నిమ్మకాయ, దబ్బకాయ, టొమేటోలాంటి తెంపరరీ ఊరగాయలు—రసాలు, సాంబార్లు, పులుసులు—పాయసాలు, పరమాన్నాలు, చిత్రాన్నాలు—అన్నీ చేసేవాడు. ఆదివారం ఒస్తే ఛస్తే ఎక్కడికీ కదిలేవాడు కాదు; కదల్నిచ్చేవాడు కాదు. సన్‌డే మనకి ఫన్‌డే; కుకింగ్ ఎక్స్‌పెరిమెంట్స్ చేద్దాం అంటూ ఏదో ఓ స్పెషల్ తయారుచేసేవాడు; రుచిగా వున్నా చెయ్యడాని కాలస్యం అయ్యేకూడ ఏదో ఆవేళ చేసేవాడు. ఆదివారం మారూమ్‌కి రాగల గెస్టుదే అదృష్టం.

అతనికి వంటరావడమే అతని తప్పుగా పరిణమించింది. అతను చేసినవి తినేసి, మెచ్చుకున్నట్టే మెచ్చుకొని ఆధోరణిలోనే అతన్ని హేళన చేసేవారు, చాలామంది.


అతని పాక పాండిత్యం విజృంభించడానికి కారణం అప్పటి ఇంగ్లీషు చీఫ్ లెక్చరర్‌గారు. ఆయన చేతుల్లో వొక స్కాలర్‌షిప్ వుండేది. అది తనకిప్పించమని అడగడానికి వోరోజు పొద్దుటే వెళ్ళేడు రామనాధం. ఇతను వెళ్ళేసరికి ఆయన చాలా కంగారుగా ఉన్నారట; ఎవరేనా స్టూడెంట్ కనిపిస్తే చాలు నన్నట్టు దిక్కులు చూస్తున్నాట్ట.

"ఏ ఇయర్ అబ్బాయీ నువ్వు?—ఫస్టియరా?— స్కాలర్‌షిప్ కోసం ఒచ్చావా?— సరే మంచిదే; చూద్దాం గానీ, నీకీవూళ్లో ఎవర్నేనా వంట బ్రాహ్మణ్ణి తెలిస్తే కొంచెం పిల్చుకురా నాయనా!— ఇంట్లో ఇవాళ తద్దినం; పొద్దుట్లేచి ఇంట్లో ఆవిడ అవతల కూచుంది; సాయం ఒస్తానన్న మట్టపు ఆవిడకి మైలట!" అన్నాట్ట ఆయన.

"సర్లేండి కాని ఎన్ని విస్తళ్ళు లేస్తాయండి?"

"దానికేముంది లేవోయ్. ఇప్పుడు విస్తళ్ళనిబట్టి రేటు మాట్లాడు కొందుకు టైమ్ లేదు. పది రూపాయలైనా సరే, ఇచ్చేస్తాను; వెళ్ళి ఎవణ్ణో ఒహణ్ణి అర్జంటుగా లాక్కురా"


*Convey their Hearty* ***DIWALI*** *Greetings to all their Patrons*




Will be Delivered at your door.

Please contact

**FOR ALL YOUR TRANSPORT REQUIREMENTS**

*Grams:* TAMERBENZ PHONE: **248.**

# B. SESHAGIRI RAO

**ACC. Cement Road & Boat Transport Contractors**

Post Box No. 14

VIJAYAWADA-1.

***Authorised Transport Contractors of the cement Marketing Company of India Ltd., to convey Cement from the Kistna Cement Works, Tadepalli in Andhra Pradesh.***

"అదిగాదండీ ఓపాతిక మంది లోపునైతే తమ కభ్యంతరం లేకపోతే నేనే లాగి చేస్తానండీ" అన్నాట్ట యితను.

"ఆ, ఏమన్నావ్? నువ్వా? నిండా పద్దెనిమిదేళ్ళులేని బొట్టికాయివి!" అని ఆశ్చర్య పడ్డాట్ట ఆయన. ఎక్కడా ఏమీ అభాసు కాకుండా పితృకార్యం ఒడ్డెక్కిపోయేసరికి ఆయన మళ్ళీ ఆశ్చర్య పడ్డాట్ట.

కాలేజీకిరాక. ఇంటర్వెల్ సమయానికి ఇంటికీ అఘోరించక పొద్దున్నగా వెళ్ళినవాడు ఏమైపోయాడా అని విచారించుకుంటూ ఇంగ్లీష్ చీఫ్ గారింటికి వెళితే అక్కడ గావంచా కట్టుకొని ఆఖరు రాయ గార్లు వేచుతున్నాడు, రామ రాధం.

ఆరోజున నా భోజనం కూడా అక్కడే.

● ● ●

సెకండియర్ చదువుతూ ఉండగా కార్తీక మాసంలో వుప్పాడికి వనభోజనానికెళ్ళేం. లెక్కల సెక్షన్లు రెండూ కలిసి మేంనూటపదహారు మంది అబ్బాయిలూ, నలభైఇద్దరు అమ్మాయిలూ. తెలుగు లెక్చరర్‌గారూ సంస్కృతం మేష్టారూ పెద్దలు. ఆ ఏడాది కార్తీక పున్నమి సోంవారం పడ్డాది. పిక్నిక్ డే అని సెలవిప్పించేశారు. మొత్తం కాలేజీ అందరూ పిక్నిక్స్ వెళ్ళిపోయారు, కోటిపల్లి వెళ్ళినవాళ్ళు అంతర్వేది వెళ్ళినవాళ్ళూ, ముక్తేశ్వరం వెళ్ళినవాళ్ళూ.

సామాన్లూ, వంట బ్రాహ్మలూ, ఇద్దరు లేబరేటరీ అటెండర్లూ ఓరోజు ముందుగానే వెళ్ళారు. మేం నాలుగు బస్సుల్లో సోంవారం వుదయం అయిదింటికి కాకినాడ్లో బయల్దేరి, సరాసరి సముద్రపొడ్డుకెళ్ళి, స్నానాలు చేసి, నిక్కీసీలిగీ తొమ్మిదిన్నరకి తోటలో కొచ్చేసరికి ఇంకేముంది వంట బ్రాహ్మల్లో పెద్దుని కాస్తా పాముకరిచేసిందట. అందరూ వనం లేదు భోజనాల్లేవంటూ కూచున్నారు. మేష్టారిద్దరూ అప్రదిష్టకి వెరిచి మమ్మల్ని తీసుకొచ్చిన బస్సుల్లో ఓ దానిమీద అతన్నెక్కించి పిఠాపురం మిషనాసుపత్రికి వెళ్ళేరు; అక్కడ కుదరకపోతే పాముల నరసయ్య దగ్గిరికి వెళ్ళాలని వాళ్ళవుద్దేశం.

అసలే వుషారంతా పాడైపోయింది; పైగా అసిస్టెంటు వంటాయన నేను ససేమిరా వండనన్నాడు. సీనియర్ మీద భక్తేమో అనుకున్నాం, కాదుట.


## దీపావళి దీపాలు!

**ఆంధ్రపాఠకుల ఆదరాభిమానాలు అందుకున్న అత్యుత్తమ నవలలు :**

**ఇంటింటా ఉంతదగిన దీపావళి దీపాలు : ఇంటింటా మెచ్చినవి, అందరికీ నచ్చినవి – ఇవే :**

**'అశ్వర్థ' గారి**

**మూసిన తలుపులు** .... 5-00

**'సుమలత' గారి**

**జీవన కలశం** .... 5-00

**కోడూరి కౌసల్యాదేవి గారి**

**శాంతి నికేతన్** .... 7-00

**చక్రభ్రమణం** .... 5-00

**ముప్పాళ రంగనాయకమ్మ గారి**

**బలిపీఠం** .... 6-50

**కృష్ణవేణి** .... 4-00

**పేకమేడలు** .... 3-00

**విశ్వనాథ సత్యనారాయణ గారి**

గంగూలీ ప్రేమకథ .... 4-00

**'త్రివేణి' గారి**

తామర కొలను .... 3-00

**'హరికిషన్' దమయంతి గార్ల**

**లోకం పోకడ** .... 5-00

*ఏ రెండు పుస్తకములకైనా ముందుగా డబ్బు పంపువారికి పోష్టు ఖర్చులుఉచితం.*

# సర్వోదయ పబ్లిషర్స్

ఏలూరు రోడ్డు • * • **విజయవాడ-2.**

వంట తనకి కొత్తట. అంద రోనూ కాలేజీ పిల్లలు కదా, ఏమాత్రం బెడిసి కొట్టినా పచ్చడి కింద తనే స్తారని భయంట.


"అంతేకదా!" అన్నాడు రామ నాథం. 'నీకేం భయంలేదు; నువ్వు పైపన్లుచూడు. నేనున్నాగా!" అంటూ పంచ బిగించాడు.

పదిహేను నిముషాల్లో తం కాస్త వుప్మా కాఫీ మాకందరికీ పడేసి, కార్యక్రమంలో పడ్డాడు. ఆవేళ ఆడపిల్ల లందరూచేరి, పంక్తిలోకి అతను వెజిటబుల్ పలావు వడ్డించ డానికొస్తే "వంటొచ్చిన మొగాడికీ" అంటే "జై" అంటూ నినాదాలు చేసేరు. రెండుసార్లు ఆశ్చర్యంలో మునిగిన రామనాథం మూడోసారికల్లా సద్దు కొని "చదువొచ్చిన అడవాళ్ళకీ" అని, "జై" అనిపించి, అందర్నీ ఆనందంలో ఆహ్లాదంలో ముంచాడు.

• • •

మేం థర్డియర్ చదువుతూండగా కాలేజీలో ప్రవేశించింది కళ. ఏమ న్నానూ ?—కరెక్ట్. ఆ యేడు కాలే జీల్లో కళ ప్రవేశించింది అసలే చలాకీ అయినపిల్ల; అందులో పి.ఆర్. కాలేజీ. మొగపిల్లల కళ్ళెప్పుడూ ఆమెమీదే వుండేవి; నిస్సహాయంగా. కళకి ఎవర్నో ఒకర్ని ఏడిపించడం సరదా, అని త్వరలోనే బైటపడిపోయింది.

"అపూర్వశక్తులు" అని వొక వ్యాసం రాసింది కళ. ఆ ఏడాది కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవాలకి పోటీలు పెట్టి, పోటీలో నెగ్గిన కథల్తో, వ్యాసాల్తో, పాటల్తో, పద్యాల్తో ఒక మేగజైన్ అనుబంధం రిలీజ్ చేసేరు. అందులో ప్రచురించమని తెలుగు మేష్టారికి ఇచ్చింది కళ, ఆ వ్యాసాన్ని. మొగాళ్ళకి వంటతెలియడం ఓ అపూర్వ విషయం అంటూ ఓ పేరా, రామ నాథం వంటగురించి తను విన్న భోగ ట్టాలు రాస్తూ, స్వయంగా చూడలేక పోయినందుకు తన దురదృష్టాన్ని నిందించుకుంటూ, ఆవిధంగా అతన్ని అభినందిస్తున్నానని వ్రాసింది. తెలుగు మేష్టారికి అందులో ఏదో వ్యంగ్యం గోచరించి, రామనాథాన్ని కేకేసి, ఇది చదివి ప్రచురించడం నీ కిష్టమేనా, కాకపోతే ప్రచురించను అన్నారు. రామనాథం తనకేమీ అభ్యంతరం లేదన్నాడు. అయితే తెలుగుమేష్టారు క్రిందని ఓ పేరా సమాధానంలాగా వ్రాస్తూ వంటవిషయంలో మగ–ఆడ అనే తేడా ప్రపంచం కుటుంబాలుగా సంస్కృతి పొందడంవల్ల, డ్యూటీలు పంపకా లయిపోడంవల్ల ఏర్పడ్డదనీ, మొట్టమొదట్నించీకూడా మొగవాళ్ళే మంచి వంటవాళ్ళనీ, పురాణకాలంలో కూడా నలుడు, భీముడు అనే పురు షుల్నే పాకప్రవీణులుగా ఉదహరించా రనీ, స్త్రీలు బాగా వండినట్టు ఎక్కడా నిదర్శనమే లేదనీ, నేటికి కూడా భోక్తలు అయిదారుమందికిమించిపోయే సరికల్లా స్త్రీలకన్నా పురుషులే విజయ వంతమైన పాకప్రవీణులుగా ప్రపంచం అంతా గుర్తిస్తున్నారనీ చర్చించి వ్రాసేరు.

అక్కణ్ణించీ రామనాథం విష యంలో అబ్బా ల్లోనూ, అమ్మాయి ల్లోనూ కూడా ఒక చైతన్యవంతమైన చిలిపితనం చెల గింది. రామనాథానికి కెప్టెన్ కుక్ అ పేరుపెట్టారు. ఆడ పిల్లల కామన్ రూమ్స్‌లో "నువ్వు ఆ వంటొచ్చిన మొ గాణ్ణి పెళ్ళాడవే, తీరి పోతుంది!" అంటూ ఒకర్నొకరు హేళన చేసుకోసాగారు

కళ అమ్మాయి హాస్టల్లో చేరలేదు. బంధువు లెవరో కాకినాడ్లో ఉంటేను, వాళ్ళింట్లో వుం టేది. వాళ్ళిల్లు మేం కాలేజీకి వెళ్ళే దార్లోనే.

ఓ నాడు మే మిద్దరం కాలేజీకి వెళుతూవుంటే, వాళ్ళిల్లు ఇంకా కాస్త దూరం వుందనగానే కళ మా కెదు రొచ్చి, "చిన్న ఆపదలో వున్నాను, కాస్త సాయం చేస్తారా?" అని చాలా మర్యాదగా అడిగింది.

రామనాథం నావేపు చూశాడు.

"ఆయన చెయ్యలేరండీ; మీరే—" అంది కళ.



ఇద్దరం ఇంట్లోకి ఆమె వెనక వెళ్ళాం. పొయ్యిమీద ఏదో గిన్నె ఆవిర్లు కక్కుతోంది. పక్కనే కత్తిపీట, సగం తరిగిన బీరకాయముక్కలూ, సగంమూరిన ఉల్లి, వేపిన కందిపప్పు— ఇలా ఏమి టేమిటో ఉన్నాయి.

"మా చుట్టాలు ఊరికెళ్ళారండీ. చుట్టుపట్ల తెలిసి వాళ్ళెవరూ లేరు. రెండురోజులై వండేసుకుంటున్నాను. తీరా ఇవాళ సమయంలో—" అని సిగ్గు పడ్డది కళ. "—ఇవాళకట్నుంచీ కమలా, సరోజా, పద్మ, రామలక్ష్మి ఎవరేనా వస్తారేమో అని చూస్తున్నానండి. ఎవ్వరూ రావట్లేదు. ఇంతట్లో దేవు ళ్ళాగా కనిపించారు మీరు—పొయ్యి మీద్ది ఏమైపోతుందోనని కంగారుపడి మిమ్మల్ని శ్రమపెట్టవలిసొచ్చిందండి—"

"ఓహో, అలాగా!" అన్నాడు రామనాథం. "సరేనోయ్, రామదాసూ! నువ్వెళ్ళు. నే నొక అరగంటలో ఒచ్చే స్తాను" అన్నాడు.

"ప్చ్ ఎందుకులేవోయ్, లేని పోని గొడవ! ఆ వుడికేది అన్నమల్లే వుంది; అయిదు నిమిషాల్లో దించేసి అట్లా బజారుకిపోయి ఏదైనా హొటా ల్నుంచి కాస్తకూరా చెట్నీ సాంబారూ పంపితే పోలా?" అన్నాను.

కాని అతను ఒప్పుకోలేదు.


"అఫ్టరాల్ ఇందులో ఏముంది లేవోయ్. కూరలు తరిగే వున్నాయి. పొయ్యివేడిగా వుంది. అన్నీ సిద్ధంగా వున్నాయి. అలా బజారుకి వెళితే మాత్రం అరగంట అవదా ఏమిటీ? ఆఅరగంటలో ఇక్కడే అయిపోతుం దిగా. మళ్ళీ ఎందుకూ, సామాన్లు వేస్తు; నువ్వెళ్ళు; నేనొక అరగంటలో వొచ్చేస్తా" అన్నాడు.

"వెళ్ళిపోఅక్కర్లేదండి. కావాలంటే మీరూ ఆయనా కూడా ఇక్కడే భోంచెయ్యొచ్చండి. నాకు అంచనా తెలియక కొంచెం బియ్యం ఎక్కువ పోసినట్టున్నాను!" అంది కళ.

"థాంక్స్. మా భోజనా లయ్యాయి.!" అన్నాను నేను కొం చెం తీవ్రంగా.

రామనాథం అప్పటికప్పుడే కాళ్ళు కడిగేసుకొని అన్నం గిన్నె మూత తెరిచి గరిటెవేసి ఒక్కసారి కలిపాడు. అన్నంగిన్నె, గరిటె, పొయ్యి అలాగే ఆకర్షించేస్తాయి అలా!

"కొంచెం ఎక్కువ పొయ్యడమేం ఖర్మ! బాగా అయిదారు మందికి సరి పడా పోసేరు. ఇంత అంచనా తెలి యక పోడం నేనెక్కడా చూళ్ళేదు!" అన్నాడు రామనాథం నవ్వి.





"ఇంకేం? దించేసి ఓమూల పడెయ్యి. చక్కగా మూడు రోజులూ సుష్టుగా భోంచేస్తుంది, అమ్మాయి గారు!" అన్నాను కసిగా ఇద్దరివేపూ చూస్తూ. చరాచరా నడిచి ఇవతలి కొచ్చేశాను.

సాయంత్రం రామనాథం చెప్పేడు—అంతా ఒక్సిదేట. ఐదుగురు అమ్మాయిలుట, మొత్తం. మిగిలిన వాళ్లంతా మేడమీదో ఎక్కడో ఉండివుంటారుట. తను ఇంటుపూర్తిచేసిఇవతలికొస్తూ వుంటే గలాగలా చప్పుడు చేసేరుట. "కంగ్రాచులేషన్స్ కళా! పందెం గెల్చేవు. భోజనాల పార్టీ నీదీ, సాయంత్రం సినిమాపార్టీ మాదీ. అసలింతకీ రుచెలా వుందో చూద్దాం పదండే, నలభీమపాకం!" ఇలా అనడం, నవ్వుకోడం వినిపించిందట.

"ఏడుస్తూ కూచో. నీదే తప్పంతాను! నువ్వే వీధిన పోయేది తెచ్చి వీపుకు రాసుకున్నావ్" అన్నాను. రామనాథం తెల్లమొహం వేసేడు. "సారీ రామనాథం నాకోపం అగలేదు ... వాళ్ళు ... డెవిల్స్. వాళ్ల నెందుకు నమ్ముతావ్? అన్నాను.

● ● ●


మేం ఫోర్తియర్ చదువుతూ వుండగా రామనాథానికి ఒక ఉత్తరం వచ్చింది.

డియర్ ఫ్రెండ్,

నేను మీగురించి చాలా వినియున్నాను. మీరంటే నాకు చాలా యిష్టము. మిమ్మల్ని పెండ్లిచేసుకోవాలని, మీ దగ్గర అనేక విషయములు నేర్చుకొనవలెనని వుండును. కాని, అడిగేటందుకు ధైర్యములేదు. మీరు మా వాళ్ళతో మాట్లాడినచో చాలా సంతోషించెదను. ఎక్కువ వ్రాయుటకు సిగ్గుగా ఉన్నది.

ఇట్లు,
రామప్రియ.

రెండు రోజులు భోగట్టా చెయ్యగా తెలిసింది; రామప్రియ అనే అమ్మాయి ఫస్టు ఇయర్ చదువుతోందని. ఫిజిక్స్ లాబొరేటరీలో ఆ అమ్మాయి రికార్డూ తెలుగు ట్యూటర్‌గారి దగ్గర ట్రాన్స్‌లేషన్ ఎక్సర్‌సైజ్ పుస్తకం తీయించి, రాత ఆ అమ్మాయిదేనని తెలుసు కున్నాం.



అప్పుడు వాళ్ళవాళ్ళనిగురించి భోగట్టా చేసేం.

వాళ్ళ నాన్నగారు రిటైర్డు టుబాకో ఇన్స్‌పెక్టరుట. వాళ్ళిల్లు జగన్నాథపురంలో, కరపవెళ్ళే దార్లో, బస్సురోడ్డు ప్రక్కనేట.

ఉత్తరం వచ్చేక వరసగా పది పన్నెండు రోజులు రామప్రియ అనే ఆ అమ్మాయి కాలేజీకి రాలేదు.

**SRIPADA NARASIMHAM Bros.,**
Manufacturers Representatives
***KAKINADA, (A. P)***

***Founded by***
**Sripada Narasimham in 1908.**

**Celebrated its Golden Jubilee in 1959 Under the Presidentship of SRI S. M. SHRINAGESH, Governor of Mysore to commemorate 50 years of service to Nation.**

**It is now previleged to represent the following firms.**

1. **The Imperial Tobacco Co., of India Ltd.,**
2. **M/s. Shalimar Paint Ltd.,**
3. **M/s. India Paper Pulp Co. Ltd.,(Bamboo Brand Paper)**
4. **The Vazir Sultan Tobacco Co. Ltd.,**
5. **The United Coffee Supply Co. Ltd.,**
6. **M/s. Kerala Soap Institute.**
7. **M/s. Shalimar Biscuits (P) Ltd.,**
8. **C & E Morton(India) Ltd.,**
9. **Geoffrey Manners & Co., Ltd., (Pharmaceuticals & General Products)**
10. **Tata Finlay Tea**

***It's "Motto" is to serve both customers & Principals fairly under all circumstances.***

"బహుశా ఈ ఉత్తరం అందేక తనకోసం వెతుకుతారని ఊహించి, కనబడ్డానికి సిగ్గుపడిందేమోలే!" అన్నాను.

"ఇంతకీ వాళ్ళింటికెళ్ళి మాట్లాడితే తప్పులేదగా?" అన్నాడు.

"ఇంటికే వెళ్ళి మాట్లాడదాం. తనతో మాట్లాడమని ఆ అమ్మాయి రాయలేదుగా. రాసినా అది సమంజసం కాదు... మరో కొన్నాళ్ళు చూద్దాం. నీకు కనబడ్డానికి సిగ్గుపడి కాలేజీ ఎన్నాళ్ళని మానేస్తుంది?—ఆ అమ్మాయిని చూడకుండా మాటలు జరపడం అనవసరం. ఆమెకి ఎంత, నువ్వంటే ఇష్టమైనా మాత్రం నువ్వామెని చూడకుండా ఇష్టపడకుండా మాట్లాడ్డం దేనికి?—ఇంటికెళితే చూడొచ్చనుకో. అయినా అక్కడికెళ్ళి మాట్టం ఏం ఖర్మ! కాలేజీలోనే నిజస్వరూపం కనబడుతుంది; ఇంటిదగ్గరకంటేనూ" అన్నాను.

రామనాథం వినలేదు. "త్వరగా తేలిపోతే మంచిదే. నాకిలా మేటర్స్ పెండింగ్ పెట్టడం ఇష్టంలేదు."

ఆ ఆదివారం ఉదయం సిటీ బస్ ఎక్కి జగన్నాథపురం వెళ్ళేం. విష్ణ్వాలయం దగ్గరే దిగిపోయి నడుచుకుంటూ వెళ్ళేం. వాళ్ళిల్లు త్వరలోనే దొరికింది.

వరండాలో నిలబడి గట్టిగా "ఏమండీ!" అని కేకేశాడు రామనాథం.

ఇరవైయేళ్ళబ్బాయి ఒకతను తలుపు తీసి యివతలికొచ్చి "ఎవరండీ?" అన్నాడు.

"నా పేరు రామనాథం. ఇతను రామదాసు. మేం ఫోర్తియర్ బి. ఏ. ఈ యింట్లో రామప్రియ అనే అమ్మాయుందా?"

"ఉంది... ...!" అన్నాడతను; "ఉంటే?" అన్న ధోరణిలో.

"మీరెవరు?"

"నేను వాళ్ళన్నని... ఏంగావాలి మీకు?"

"ఇంకా పెద్దవాళ్ళెవరూ లేరా?"

"లేరు. మా నాన్న బజారుకెళ్ళారు."

"—సరే. మేం మళ్ళీ వస్తాం. మీ నాన్నగారొస్తే, రామనాథంగారొచ్చారని చెప్పండి. రామనాథం ఎవరంటే, రామప్రియని అడగమనండి; చెబుతుంది... ...మీ రెప్పుడుకావాలంటే అప్పుడు కబురు చెయ్యొచ్చు. నా ఎడ్రస్ మీ సిస్టర్‌దగ్గిరుంది!"

లోపల్నించి నవ్వులు వినబడ్డాయి. అందరం అటు చూసేం. తెరిచివున్న తలుపులోంచి ఏం కనబడలేదు. పక్కనుంచి శబ్దాలు వస్తున్నాయి.

"కెప్టెన్ కుక్ కనిపెట్టినప్రాంతం ఏదిరా?" అని ఓ అమ్మాయి అడుగుతోంది.

"జగన్నాథపురం!" అని సమాధానం.

"కుక్ జలసంధి ఎక్కడుందిరా?"

"వంటింటికి గంజి కుండీకి మధ్య!"

మళ్ళీ నవ్వులు.

"నోళ్ళు మూసుకోండిరా—ఏమిటా అల్లరి—ఇవతల పెద్దమనుషులు నిలబడి మాట్లాడుతూ వుంటేను!"

ఇంతలో ఓ పెద్దాయన వీధిలోంచి వచ్చారు. "ఎవరయ్యా?" అంటూ మెట్లెక్కారు.

అప్పటికే రామనాథానికి కొంచెం కోపం వచ్చింది. కాని, అంతకుమించి ఎప్పుడూ రాదు.

"నా పేరు రామనాథం—" అని ప్రారంభించాడు.

లోపల్నించి సన్నగా "వల్లకాట్లో రామనాథాయ!" అని వినిపించింది.

ఇరవైఏళ్ళబ్బాయి చకచకా లోపలికెళ్ళి, ఎవర్నో ఠపీమని కొట్టడం, సన్నగా ఏడుపూ వినబడ్డాయి.

"సారీ సార్. ఇంత అల్లరిమూకని ఎలా భరిస్తున్నారో పాపం! ఈ ఇంట్లో

రామప్రియ అని ఓ ( మ్మాయి— బహుశా మీ డాటర్‌ఏ ౯ గా—నాకు, ఇదుగో ఈ లెటర్ రా ( ది ...'

పెద్దాయన ఉత్తరం అందుకో బోయాడు. కాని, రామ ాధం ఇవ్వ లేదు. ఆయన దూరంనించ అంతా చది వేశాడు. కోపంతో, లో లికి వెళ్ళి; 'చిన్నీ' అన్నాడు. చిన్ని అ ్కడే వున్న ట్టుంది. "ఏమిటే ఆ రా ూ?" అని గద్దించాడు.

"మరేమోనే చిన్నక్క రాయనం టూంటే కూడా కళక్క ాయమంది నాన్నా. నీకేం భయంలేదు ఎవరూ ఏం అనరూ అని ... ...'

"ఛీ నోర్మయ్ ఇన్ని తె సినదానివి ఆ రోజే ఎందుకు నాతో ప్పలేదు?— మొహంచూడు! సిగ్గులేదు టే?— అది రాయమందిట, నువ్వు ాశావుట! అది ఉప్పు తేల్లో దూకమ టే దూకు తావుటే?—' అని ఆయ ఇవతలి కొచ్చాడు. 'ఆ వుత్తరం ఇస్తారా?'

"ఇవ్వను"

"మీరు క్షమించాలి, పి లు; ఏదో చిన్నతనం—"

"ఇవా చిన్నతనం ఆటల ?"

"క్షమించ మంటున్నా !"

"క్షమిస్తారు!—ఇదే ఇం వరి కన్నా రాస్తే—'

లోపల్నించి నవ్వులు. 'ఇంకెవరి కన్నా రాస్తే—' వెక్కిరిస్తున్నా రెవరో.

రామనాథం జబర్దస్తీగా లోపలికి కెళ్ళాడు. 'ఎవరండీ ఆ ( ంప్టింగూ, తమాషా అంతా చేస్తున్నద ?—ఓహో తమరా?— అపూర్వశక్తులు వ్యాసం రాసిన వారు మీరేకదూ — మీ అ పూర్వ శక్తికి నా నమ ్కారాలు. మీదర్శనం ఇక్కడ లభి చడం అపూర్వం...

"మీకు నాకన్నా ఎక ్వ డబ్బు ఉంది కాబోలు; అంత మా ్తాన మా లాంటి వాళ్ళతో ఇలా ఆటలాడ్డం అంత ంచిది గాదు. ఈ ఆటలో ఎల్ల ప్పుడూ మీరే గెలుస్తూ ఉంటారని భ్రమ పడకండి, నేను తల్చుకుంటే మీకు అపకారం చెయ్యలేక పోను!

'నాకు వంట చేతగావడం మీకంత అపహాస్యంగా వుందా? ఈ దేశం వాళ్ళు రోజుకు రోజూ మరీఇంత మూర్ఖు యి పోడం శోచనీయం. అన్ని దేశాలవాళ్ళతోసమంగాచదువుకుంటు న్నామని సంబర పడిపోతున్నావా అమ్మడూ!— అయితే మరి చదువులో జ్ఞానం ఏకంట లేదేం?

"వం ొచ్చిన మగాడయితే ఆడ లక్షణాలుంటాయనుకున్నావా? ఆడ వాళ్ళ హార్మోనులతో పుట్టాడను కున్నా ?—అదొక కళ! ఏదో పేరుకి మాత్రం కళకాదు!— నిజమైన కళ! అరవైనాలుగు కళలకీ అవకాశం యిచ్చేది ఆహారం, దానిక్కారణంవంట అనే కళ! దాని కివ్వవలసిన గౌర వం యివ్వడం మానేసి, అదొక చాకిరీ కింద హీనపర్చేసిన ఈ దేశస్థులదీతప్పు! రోజుకు రెండు రూపాయలు పారేస్తే చేతకాక పోయినా ఒచ్చునంటూ బయలు దేరి రుచులూ అభిరుచులూ పాడుచే ప్రొఫెషనల్సుని కొను క్కునే వి ా పెద్దల్దితప్పు. నిన్నని ప్రయో జనంలేదు !

"కా , ఒకదాని కొకటి కలిపి యిలా మనుష్యులతో వినోదాలాడితే కొంచెం ప్రమాదం వుంటుంది; జాగ్రత్త!'

ఊసలాగా ఇవతలి కొచ్చాడు రామనాథం. "మీపెర్మిషన్ లేకుండా మీ ఇంట్లోకి వెళ్ళినందుకు క్షమిం చండి... ...ఇక్కడ మీరు చెబితే వినేదీ, పట్టించుకొనేదీ ఎవరూ లేరని స్పష్టం అయిందికదా; అందుచేత నేనే చెబుదామని వెళ్ళాను." అని ఆ పెద్దా

నమ్మకమైన
కళ్ళజోళ్ళకు
మోహన్
ఆప్టికల్
కంపెనీ

మ్యాన్యుఫాక్చరింగ్
ఆప్టీషియన్స్

ఏలూరు రోడ్డు,
గవర్నరుపేట,
విజయవాడ-2.

Phones :
Office : 1149
Res : 2188

యనతో చెప్పేసి, గబగబా మెట్లుదిగి వెళ్ళాడు.

## 2

నెల్లాళ్లయింది.

నాలుగు రోజులు ఇక్కడే వుండి, కోర్టుపని కాగానే రోజు మిగిలిన టైమ్ నాతోనే కులాసాగా గడిపిన బాలాజీ, వెళ్ళిపోతూ వెళ్ళిపోతూ అదీ రైలుకి గంట కొట్టేసినాక ఎత్తాడు రామ నాథం సంగతి. "అన్నట్టు మొన్నీ మధ్య రామనాథం కనిపించాడోయ్" అన్నాడు.

"అరెరె ఎక్కడున్నాడు?– ఏం చేస్తున్నాడుట?" అన్నాను కంగారుగా.

బాలాజీ పకాపకా నవ్వేసి "ఎక్కడున్నాడో నాకు తెలీదుగాని ఏం చేస్తున్నాడో మాత్రం తెలుసు!" అన్నాడు.

నేను ప్రశ్నార్థకంగా చూసేను.

"... ..ఇంకేమిటి చేస్తాడు, వాడి బొండ! ఎక్కడో వంట చేస్తూవుండి వుంటాడు!" అని మళ్ళీ వేళాకోళంగా నవ్వాడు బాలాజీ.

నాకు షాక్ తగిలింది. పాపం రామనాథం! దురదృష్టవంతుడు. ఏదీ నిలకడగా చెయ్యలేని మనిషి అయి పోయాడేమో. ఎప్పుడూ నవ్వేస్తూ, నవ్వులపాలైపోతూ అందులోనే వొక పట్టుదల పెంచుకొని హటాత్తుగా నలుగురి నోళ్ళలోనూ చెడ్డవాడై పోతాడు. బి. ఏ. ప్యాసయినాక అన్నే ళ్లలో అయిదు ఉద్యోగాలు మారాడు.

వాణ్ణి సక్రమంగా, వాడూ వొక మనిషికింద ఎవరూ జ్ఞాపకం పెట్టు కోరా?

ఎక్కడున్నాడో, ఏం చేస్తు న్నాడో!

గార్డు విజిల్ వేసేడు. రైలుకి ఎవర్నైనా దిగబెట్టడానికి వెళితే – ఆనందంలో వున్నా ఆవేదనలోవున్నా ఇదిమాత్రం తప్పక వినబడుతుంది...

"సరే, నే వెళ్ళొస్తానోయ్ – మా లాయరుగారి దగ్గరికి మరోసారివెళ్ళి – ఒక లెటర్ రాయిస్తావుకదూ!" అన్నాడు బాలాజీ.

"అఁ అఁ, షూర్. నువ్వూ లెటర్స్ రాస్తూవుండు." అని చెయ్యెత్తాను, టాటా చూపిస్తూ.

ఇంక లాయరూ లేదు, డాక్టరూ లేదు. నామనస్సు మళ్ళీ రామనాథం జ్ఞాపకాల్తో నిండిపో సాగింది. వాడా దిక్కుమాలిన పాకశాస్త్రం మరిచిపోతే బాగుణ్ణు. లేకపోతే ప్రతీ చవటా, మగా ఆడా, వాణ్ణి వంటవాడికిందే గుర్తుపెట్టుకోడమా! ఆమాట వాడితో అంటే "నేనేం ఎవరి వంటయినా పాడు చేసేనా? చాతనయితే నే చేసినట్టు చెయ్యమను. అందరూ అన్ని పన్లూ చేస్తున్నారు కారూ? మెకానిక్కు, ఫిట్టర్సు, గుమాస్తాలు – అందర్నీ మేకుల పురుగులు, పుస్తకాల పురు గులూ అంటున్నారా ?"–ఇలా అంటూ పోతాడు. ఎవరింటికేనా భోజనానికి వెళితే "ఈ అవకూర సరిగ్గా కుదర లేదండీ. ఇంకొంచెం ఉడికాక పొయ్య


నేషనల్ లితో ప్రింటర్స్

(పోటో ఆఫ్‌సెట్ ప్రింటర్స్)




గాంధీనగర్ విజయవాడ.2

GRAMS "PRINTERS"

ఫోన్స్ : 599 అండ్ 266

వలసింది." అనీ, ...కపోతే "ఈ పులి హోటల్లో పులుసు పచ్చివాసన వేస్తోంది, కొంచెం వెచ్చగిల్లించి తగల్నిస్తే ఇంకా ...జాగా ఉండేది-" అనో సలహా లివ...మే. ఆడవాళ్లూ, వాళ్ళ మొగవాళ్ళ ఆశ్చర్యపడ్డట్టు నటించడం, హేళగా నవ్వుకోడం; "నా కొచ్చిన ... మరిచిపోడం ఎందుకు ? నాకుర...ని విద్యలు నేర్చుకోడం ఎందుకు ?- ... నా కెవరూ ఉద్యోగాలు ... చూసిపెట్టక్కరేదు. కాస్త పెట్టుబడి ...ట్టండి. ఫస్టుక్లాసయిన హోటలు ...ట్టి చూపిస్తాను నా తడాఖా." ... వాడికి తెలిసిన వంట హోటలు ...టు కాదని వాడికి తెలియదు.

ప్లాట్ ఫారం ...క్కెట్ యిచ్చేసి ...రెటపడుతూ ఉంటే "యామండోయ్-...లాసా ?" అని మృదువైన పలక...ంపు వినబడ్డాది. పక్కకి తిరిగి చూశాను ... ...

"నమస్కారం రమాదేవిగారూ! ... ...మిటి, ఎవర్నైనా దిగబెట్టడాని...చ్చారా ?"

రమాదేవి పెంకెతనంగా నవ్వింది. దిగబెట్టడానిక్కాదు బాబూ, సాగ...ంపడానికి! — ఇరవై రోజులైంది, ...మా అన్నయ్య తోడబుట్టు, కొత్తగా ...ళ్ళయిందిగా, పెళ్ళాన్ని తీసుకు...క్కావొచ్చాడు, హైదరాబాద్ చూడ్డానికని. మా ఒదినగారు ఉళ్ళో...కపోయినా మాకు తప్పిందిగాదు. ...ర్వాల ధర్మమా అనీ గవర్నమెంట్ ...లీడేస్ ధర్మమా అనీ మొత్తం ఇరవై రోజులు తీసుకుంది, ఘటాలు ... సరికి !— మన్లోమనమాట సుమండీ— మళ్ళీ మా అన్నయ్యతోగాని ఒదినతోగాని అనేరు !"

"థాంక్స్ !"

"అదేమిటండోయ్— ?"

"అంతేగా మరి !— మీరు మీ అన్నయ్యతోనూ ఒదినతోనూ చెప్పలేని వొకానొక మాట చెప్పేటందుకు నన్ను సెలక్ట్ చేసుకున్నందుకు !"

రమాదేవి నవ్వింది.

"అబ్బా, ఏం చుట్టాలోకాని ... ఫెక్ట్ బోర్డమ్. ఎన్నాళ్ళు తిని... పోయినా పర్వాలేదుగాని— ప్రస...గాలు ?— గవర్నమెంటు పనీ, సై...సీయింగూ ప్రోగ్రాం వేసుకొని అ...


## Q UESTIONS & ANSWERS

**B. : C.**

**BOTANY**

| | | |
|---|---|---|
| Vol. (i | Algae, Histology Mc phology | 6 - 50 |
| Vol. (i | Texonomy, Fungi, G netics | 6 - 50 |
| Vol ( | ) Eryophyta, Pteridc hyta, G mnosperms, Embryo ogy, Pl siology, Ecology etc | 6 - 75 |

**ZOOLOGY**

| | | |
|---|---|---|
| Vol- ) | Invertebrata | 7 - 50 |
| Vol. ( ) | Chordata | 7 - 50 |

**CHEMISTRY**

| | |
|---|---|
| In rganic Chemistry | 4 - 00 |
| Pl sical Chemistry | 4 - 75 |
| C ganic Chemistry (In print) | |

**PHYSICS**

| | |
|---|---|
| Li ht | 4 - 00 |
| Pr perties of Matter | |
| Sc und | 2 - 50 |
| H at | |

**B. A.**

| | |
|---|---|
| Modern Europe | 4 - 00 |
| Politics | |
| Vol. (i) Theory and Organisation | 3 - 50 |
| Vol (ii) Modern Governments | |
| Indian History | |
| Vol. (i) Ancient India | 4 - 00 |
| Vol. (ii) Medieval India | |
| Vol. (iii) Modern India (In print) | |
| General Economics | 5 - 00 |

**B. COM.**

| | |
|---|---|
| Mercantile Law | 4 - 00 |
| Business Organisation | 3 - 00 |

**PRE - UNIVERSITY**

| | |
|---|---|
| Physics | 2 - 75 |
| Chemistry | 2 - 25 |
| Botany | 2 - 25 |
| Zoology | 2 - 50 |
| Mathematics | 3 - 75 |
| English Pass Guide | 3 - 00 |

**C MMERCIAL LITERATURE CO**

BRODIEPET — GUNTUR-2.

గారు ఒచ్చేడు. ఆ కాలక్షేపం సరి పోక మధ్య నా గొడవ ఒకటీ, ఆయ నకి!— గడియకోసారి నాస్టల్ గురించి జీతంసంగతీ అడుగుతాడు. భోంచేస్తు న్నంతసేపూ నా వంట మెచ్చుకోడంతో సరిపోతుంది— లేకపోతే ఆయనగారి న్యూలీ వెడ్ వైఫ్‌గార్ని వర్ణిస్తుంటానని భయంకాబోలు. ఇంక టైము దొరికితే చాలు; నా మేరేజ్ సంగతి ఆయనకో సైడ్ బిజినెస్‌లా అయికూర్చుంది!"

"మీరలా ఆగ్రహించడం నాకు చాలా సంతోషంగావుంది" అన్నాను నేను పెంకెతనంగానే నవ్వుతూ.

"అదేమిటి, మళ్ళీను?

"అంటే మరేమీలేదు. ...మీకు పెళ్ళికాలేదన్న విషయాన్ని లోకులు గుర్తిస్తున్నారని మీరు తెలుసుకోడం, వాళ్ళు మీ పెళ్ళిప్రసక్తి తేవడాన్ని మీరు మృదువుగా ఖండించడం— ఇలాంటివి వుండే, ప్రస్తుతం మీరు పెళ్ళికి చాలా సుముఖంగా వున్నారన్న విషయాన్ని తెలియజేస్తాయి—పది హేను పదహారేళ్ళ అమ్మాయిని, ఏమే బావని పెళ్ళాడతావు అంటే; "పో నాన్నా!" అంటుందిచూడండీ, అలా లేవూ మీ మాటలు?"

"—సరిపోయింది, సరి!..."

"పోనీలెండి; మీకు లోపల ఆనం దం, పైకి ఆగ్రహం తెప్పిచే విషయం మాట్లాడ్డం నాకు క్షేమంకాదు... ... ఇంటికేనా"?

"ఆఁ!—ఒకసారి మీరూ రా కూడదూ?"

వెళ్ళొచ్చు. కాని' వెళితే నర సింహం ఒదిలిపెట్టడు. అతని కిప్పుడు యీ వయసుపెరిగిన కన్య వివాహ సమస్య చాలా బాధాకరంగా వుంది. అందులో దింపుతాడు నన్ను. ఏమేనా సంబంధాలు చూస్తున్నావ అంటాడు. లేకపోతే ఫలానా సంబంధం ఎలా వుంది, నీ అభిప్రాయ మేమిటి, అంటూ వివరాలు ఏకరువు పెడతాడు.

బయల్దేరాం.

"చిన్నప్పుడు పెళ్ళిచేసేస్తే బాగుండి పోను" అంటాడు నరసింహం. "ఎందుకు చేసేసుకోవూ" అంటే అప్పుడే అలా అయిపోయిందంటాడు. పదిహేనేళ్ళకి స్కూల్ ఫైనల్ ప్యాసై, ఇతను మొట్ట మొదటి సంబంధం తెచ్చిననాడు— "నాకు పెళ్ళొద్దన్నయ్యా, నే చదువు కుంటా" నన్న చెల్లెలిమాటలు ఎంతో యింపుగా వినిపించి వుంటాయి. అప్పు డైతే డబ్బో, చదువో, అందమో, గుణమో ఏదో చూసి తృప్తిపడి అయిం దనిపించేసేవాడు. ... ఏడెనిమిదేళ్ళు గడిచిపోయాయి. ఇప్పుడు రమాదేవి గ్రాడ్యుయేట్ అయి, రివిన్యూడిపార్ట్ మెంట్లో టైపిస్టుగా, గుమాస్తాగా రెండేళ్ళు పనిచేసి, బియ్యీడీ అయి, టీచర్ చేస్తోంది. ఇపుడు చూడబోయే వరుడిలో గుణం కనబడాలి, అందం కనబడాలి, చదువు కనబడాలి, డబ్బు కూడా తలయినంతగా కనబడాలి. ప్రూ డెన్స్ అనే ముసుగు వెనక చంపుకో లేనన్ని కోరికలు ఉంటాయి—నిజమే, అప్పుడు పెళ్ళిచేస్తేఆకారం,సంస్కారం, భాషా, భావాలు ఏవీ ఇప్పుడామెలో ఉన్నట్టు వుండకపోవచ్చును. కాని, అలా ఆలోచిస్తూ కూచోడం సంప్ర దాయం కాదు.

నే అనుకున్నట్టుగానే నరసింహం, ఒక పేపర్లో ఎడ్వర్టైజ్‌మెంట్‌కి, ఎర్రసిరాతో చుట్టూ బోర్డర్ గీసి— రమకోసం—అని వ్రాశాడు. కుశల ప్రశ్నలు అయ్యా అవగానే "ఇది చూడు—" అంటూ నా కందించాడు.

"ఇదు మీకోసం కు; మీరే చద వండి" అని రమాదేవి కిచ్చాను.

"ఇది పైకి చదువు. అతనూ వింటాడు" అన్నాడు నరసింహం.

రమాదేవి చదవసాగింది. "కావ లెను—

"గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఒక ఉన్నత పదవిలోవున్న ఒక ఆంధ్ర బ్రాహ్మణ యువకునికి వధువు కావ లెను. వధువు భారత దేశంలో ఏ రాష్ట్రా నికి చెందినా, ఏ కులానికి చెందినా యిబ్బందిలేదు. అందంగా వుండాలన్న పట్టింపులేదు. తగుమాత్రం అందంగా వుంటే చాలు.

"కాని వధువుకు ఇరవైయేళ్ళు దాటి ఉండాలి. ఇంగ్లీషు, హిందీ, తెలుగు— ఈ మూడు భాషల్లో ఏదో ఒకటి ధారాళంగా మాట్లాడ్డం రావాలి. ముఖ్యమైన అర్హత మరొక్కటి ఏమిటంటే వధువుకు ఆంధ్ర బ్రాహ్మణ భోజనం బాగా అవగతమై, అది తయారు చెయ్యడం క్షుణ్ణంగా తెలిసుండాలి. ఈ ఆఖరు విషయంలో ఏమాత్రం వెసులు బాటూ కుదరదు. పరీక్ష పెట్టే హక్కును వరుడు పొందివున్నాడు. పరీక్ష అవ మానం అని భావించని కన్యలే యీ ప్రకటనకి జవాబివ్వడం మంచిది..."


రమాదేవి పేపరు నేలకేసి కొట్టి "ఎవడో పిచ్చివెధవలా గున్నాడు!" అంది.

నరసింహం విచారంగా మొహం పెట్టి "నువ్వో పెద్ద పెసిమిస్టువి రమా" అన్నాడు.

"ఎక్స్‌క్యూజ్మి—" అన్నాను నేను "మీ పెళ్ళివిషయంలో మళ్ళీ జోక్యం చేసుకుంటున్నాను – ఇందులో అసం దర్భం ఏముందండి?"

"అసందర్భాని కేముంది?— భారత దేశం మొత్తం మీద ఎందరు ఇరవై ఏళ్ళు దాటిన పెళ్ళికూతుళ్ళున్నారో తెలుసుకుందుకి పేపర్లో వేసి నట్టుందిగాని – నిజంగా వధువు కావలసి వేసిన ప్రకటనా ఇది? దీంట్లో పెట్టిన క్వాలిఫికేషన్సు ఇండి యాలో అందరికీ సరిపోతాయి!" రమాదేవి.

"ఆన్ ది కాంట్రరీ–ఈ ప్రకటనలో స్కోప్ ఆంధ్రబ్రాహ్మణ అమ్మాయిలకే పరిమితం అయివుందని నానమ్మకం."



అన్నాడు నరసింహం. "నువ్వు చెప్పినట్టు ఏపార్శీ అమ్మాయో సింధీ అమ్మాయో ప్లేస్ చేసిందనుకుందాం. ఆవిడకి ఇంగ్లీషు, హిందీ మాట్లాడ్డం వచ్చేఅనుకో అయితే ఆంధ్ర బ్రాహ్మణ భోజనం మాటేమిటి?"

"బాగా చెప్పావ్!–ఇంటర్ వ్యూలో కూచోబెట్టి వంకాయ పచ్చికారం పెట్టో; ములంకాడలు ఆవపిండీ పెట్టో కూర వండమంటే సరి!" అన్నాను నవ్వుకుంటూ.

అతను పెట్టే పరీక్ష అలాగే ఉంటుందంటావా?" అంది రమాదేవి.

"అలాగే ఉండొచ్చు; ఇంచుమించు ... ... లేకపోతే ఓ థియరీ పేపరు ముందుగా ఇస్తాడో" అన్నాను ... ... నాకూ నవ్వొస్తోంది. ఆ సబ్జక్టు అలాంటిదా?

"నన్ను అడిగితే అది మంచి పద్ధతి అంటాను—" అన్నాడు నరసింహం.

"మీ అమ్మాయికి పాటొచ్చునన్నారూ?–ఏదీ ఓసారి అమ్మాయిని అలా నడవమనండీ, చూద్దాం! అని కుంటి వెధవప్రశ్నలువేసే వాళ్ళకంటె

ఇదెంతో దర్జాగా ఉంది!" అన్నాడు నరసింహం.

"అబ్బబ్బా! మీరా ఇద్దరూ బుర్రకథ ట్రూప్ వాళ్ళలాగా నన్ను ఊదర గొట్టేస్తున్నారు!

"నిన్ను ఊదర కొట్టాలని కాదు రమా. అలా డిస్కస్ చేస్తూంటే పాయింట్స్ ఒస్తాయి–ఇంక అన్నిటికీ మించి, వయస్సు ఇరవైదాటాలన్నాడు. తల్లీ తండ్రీ బంధువులూ అంతా ఉన్న పిల్లలకైతే శ్రమపడీ, భ్రమపడీ తగిన సంబంధం అయినా కాకపోయినా తగిన వయస్సు రాపించే యీడులో మూడుముళ్లూ వేయించేస్తున్నారు. ఇరవైదాటిన వాళ్ళు అరుదే."

"ఆవిషయం మాత్రం నేనొప్పుకోను. ఇరవైదాటినా పెళ్ళికానివాళ్ళు కోకొల్లలు! వీధికి ముగ్గురేసి ఉంటారు! కట్నపిశాచి మహాత్మ్యం ఏమని చెప్పను!"

"సరే సరే–అందులోకి వెళ్లొద్దు మనం; అదిప్పుడు తేలదు... ...ఉన్న పళంగా నువ్వు దీనికి ఎప్లయ్ చెయ్యడమే!"

"ఏమో ఆయన వంట తెస్తు చేస్తానంటే నాకేమిటో దిగులుగానే ఉంది."

నేను నవ్వాను "ఇందాకే కదండీ, ఆయనెవరో, మీ వంటలు అద్భుతంగా ఉన్నాయంటూ పైగా లెక్కాడు!"

## 3

పదిహేను రోజులైంది.

ఆరోజు నేను ఆఫీసుకి పోవాలని తొందర పడుతవుంటే రమాదేవి వచ్చికూచుంది.

"మీతో పదినిమిషాలుమాట్లాడాలి. ఎక్కడికేనా వెళ్ళి ఆఫీసుకి లేటొస్తానని ఫోన్ చేసిరండి" అంది.

"పది నిమిషాలే అయితే ఫోన్ చెయ్యక్కర్లేదు."

"ఓ అరగంట ఆలస్యం అయినా కావచ్చు."

"అలా అయితే మీరు సాయంత్రం రావచ్చు" అన్నాను నవ్వుకుంటూ.

"–ఏమండీ, రోడ్డు మీద నడుచుకుంటూ డిస్కస్ చేసుకుంటూ పోదాం. రహస్యానికి రోడ్డంత భద్రమైన ప్రదేశం మరొకటి లేదు!"

"రహస్యం అని నేనన్నానా?"

"కాకపోతే మరీ మంచిదీ."

"మీరిలా మాటకి మాట చెప్పుకుంటూ తాత్సారం చేస్తే అరగంట అవనూ అవుతుంది; నేను మాట్లాడబోయేది అలాగే ఉండిపోతుంది. అదీగాక; అలాతొందరగా పంపులోంచి నీళ్ళుపడ్డట్టు నే మాటాడలేను సుమండీ. ప్లీజ్. వెళ్ళి ఫోను చేసిరండి."

"సరే వెళ్తానుగాని సంగతేమిటో క్లుప్తంగా చెప్పండి. సస్పెన్సు భరించలేక పోతున్నాను."

"ఏం లేదు. మీరు ఢిల్లీకి ఏదో ఆఫీసు పనిమీద వెళ్తున్నారట్టగా! నాకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇరవై ఎనిమిదిన ఇంటర్వ్యూకి రమ్మని ఆర్డర్ పంపేరు. మొన్నటి పెళ్ళి, ఎడ్వర్టైజుమెంటాయన పదిహేను–ఇరవై అయిదు తారీకుల మధ్య హైదరాబాద్ ఒస్తున్నాను, ఆ తేదీల్లో ఊళ్లో ఉండగలరని భావిస్తున్నాను, అని వ్రాశాడు. అంచేత, ఈ ఇంటర్వ్యూ అయిపోయేదాకా మీ ఆఫీసు పని వాయిదా వెయ్యగలరేమో, అలా అయితే మీరూ నేనూ కలిసి ఢిల్లీ వెళ్ళచ్చు, లేకపోతే మా అన్నయ్యని తీసుకు వెళ్ళాలి— అని!"

"అబ్బ!— నిజంగా మీరన్నట్టు పంపులోంచి నీళ్ళు పడ్డట్టే మాట్లాడారండీ— ఉండండి ఫోన్ చేసి వొస్తాను... ... ఆ కాయితాలుతీసి, ఏదేనా మడతపేచీ వెయ్యడానికి వీలు ఉంటుందేమో చూదాం."

పక్క వాటాలో డాక్టరుగారింట్లో ఉంది ఫోన్. వాళ్ళ ఫోన్ అవసరం ఒచ్చినప్పుడు తప్ప వాళ్ళతో మాట్లాడ్డం కుదరకుండా ఉందే అని వాళ్ళ ఫోన్ అవసరం ఒచ్చినప్పుడల్లా విచారిస్తూ వుంటాను. ఇప్పుడూ ఆ పనే చేస్తూ, డబ్బాలో పదిహేను నయా పైసలు వేసి, కార్యక్రమానికి ఉపక్రమించేను... ...అయింది.

ప్రయాణం, అందులో గవర్నమెంట్ పని—వాయిదా వెయ్యడానికేముంది, పెద్దగ డబ్బు ఎడ్వాన్సు కావాలని నోట్ రాస్తే సరి!—బిల్లు ప్యాసై ఎకౌంటెంట్ జెనరల్ కి వెళ్ళి ఒచ్చేసరికి పదిహేను రోజులు కళ్ళుమూసుకుని గడిచిపోతాయి... ...అనుకుంటూ తిరిగి వొచ్చాను. ద్వారం దగ్గర్నుంచే "చెప్పండి!" అంటూ లోపలికి అడుగు పెట్టాను.

ఆశ్చర్యం!—లోపల రామనాధం కూచుని ఉన్నాడు!!! రమాదేవి అతన్ని చూసి లోపలికెళ్ళి నట్టుంది. టీపాయ్ మీద ఆమెవొదిలివెళ్ళిన పెన్ను, పెన్సిలు పరీక్షిస్తున్నాడు రామనాధం.

"హల్లో! ఎన్నాళ్ళకెన్నాళ్ళకి! ఏమి టిలా సడెన్‌గా ఊడిపడ్డావు! మేఘంలేని మెరుపులాగ!! ... ఉత్తరమేనా రాయకూడదా, ఫలానా చోట వున్నానని, ఫలానాపని చేస్తున్నానని!" అన్నాను.

రామనాధం తీరుబాటుగా ఊపిరి పీల్చుకుని "—పొద్దుట జి. టి. లో వచ్చాను. పదింటివరకూ కూచుని, మీ ఆఫీసుకి ఫోన్ చేసేను. వాళ్ళు యీ ఎడ్రస్ చెప్పేరు. మళ్ళీ ఆఫీసుకి పారిపోతావేమో అని టాక్సీ వేసుకు చక్కా వొచ్చాను!" అన్నాడు.

రమాదేవి వెనక ద్వారం దగ్గిర అవుపడింది. "నే వెళ్ళిరానా, రామదాసుగారూ? సాయంత్రం మా యింటి కొస్తారా?"

"ఓ యస్.—కానీ, ఇదిగో ఇతను మా ఫ్రెండ్, రామనాథం.. ఎక్కడ్రా ఉంటు ?"

"ఢిల్లీ !"

"ఢిల్లీలో ఉంటున్నాట్టం... ఈవిడ రమాదేవిగారోయ్. బి. ఏ., బి. ఇడి. టీచర్‌గా వుంటున్నారు. నా ఫ్రెండ్ నరసింహం సిస్టరు. పైగా నాకు వేలు విడిచిన పింతల్లి కూతురుకూడాను— ఢిల్లీలోనే ఈవిడక్కూడా త్వరలో ఓ ఉద్యోగం అయ్యేటట్టుంది. ఈ నెలాఖర్ని ఇంటర్వ్యూ ఉందిట."

"ఓహ్హో, అలాగా !" అని నమస్కారం చేసేడు రామనాథం. "ఢిల్లీలో బిగ్ విగ్స్‌ని చాలామంది నెరుగుదునండీ. నా వల్ల ఏదేనా సాయమ్ముంటే చెప్పండి, తప్పకుండా చేస్తాను!— ఎప్పుడు ప్రయాణం ?"

రమాదేవి కృతజ్ఞతతో నవ్వింది. "మెనీ థాంక్స్.—ప్రయాణం సంగతే ఇంకా డిసైడ్ కాలేదండీ. ఈయనక్కూడా ఏదో ఆఫీసుపనుందిట ఢిల్లీలో. ఆయన్తో కలిసి వెళదామనుకుంటున్నాను. ఇంతకీ ఇంటర్వ్యూ నెలాఖర్నిలెండి" అంది.

"నేనూ ఇరవై దాటకే బైల్దేరుతున్నాను. అంతా కలిసే పోవచ్చు."

"ఔనుగాని, ఎందులో వున్నావు ప్రస్తుతం ? అమధ్య రైల్వేలో వున్నావన్నారు."

"ఆ రైల్వే ఉద్యోగం అంతా బోగస్" అన్నాడు రామనాథం... "—కేటరింగ్ మేనేజర్స్ కావాలంటే ఎప్లయ్‌చేసి, వెళ్ళాను. నీక తెలుసుగా, నాకు కుకింగ్ మీదే ఇంటరెస్ట్. రైల్వే కేటరింగ్ !—వెధవది కర్తిచెయ్యిందీ లాభాలు రావనుకునే నష్టాలు !— అఫ్‌కోర్స్; జీతం నాలుగువందల ఎనభై యిచ్చేవారనుకో. రెండేళ్ళు చేసేసరికి మొహం మొత్తింది.— అయినా ఓసంగతి ఒప్పుకోవాలి; నేను విడిచి పెట్టకుండా రెండేళ్ళపాటు చెయ్యగలిగిన మొదటి ఉద్యోగం, అది!—"

"మరి ఇప్పుడో ?"

"ఇప్పుడు ఢిల్లీలో అశోకా హోటల్ లేదూ, గవర్నమెంటాఫ్ ఇండియది!—దాంట్లో వెజిటేరియన్ సెక్షన్‌కి హెడ్‌కుక్‌గా వుంటున్నాను. ఎనిమిది వందలిస్తున్నారు; మొన్నే కన్‌ఫర్మ్ చేసేరు. ... ... చిన్నప్పుడు అన్నిరకాల వంటలూ తెలును గదా అని మహాగర్వ పడేవాణ్ణి, కాని మాంసాహారశాఖని నిర్లక్ష్యం చేసేనని తెలియలేదు. అసలు కాంప్లికేటెట్ తింగ్స్ అన్నీ అందులో ఉన్నాయి. పైగా ఈ అశోకా హోటల్‌కి విదేశాలనించొచ్చే అతిథులెక్కువ. వాళ్ళంతా మాంసాహారులే. అంచేత ఆ సెక్షన్ హెడ్డే మొత్తం హోటల్ హెడ్‌కింద పరిగణింప పడతాడు. అతనికి జీతంకూడా ఎక్కువే – నాది ఎనిమిది వందలనించి పదహారు వందలవరకు, అతనిది వెయ్యినించి పద్దెనిమిది వందలవరకూను !"

నేనూ రమాదేవీ నోళ్ళుతెరుచుకొని వింటున్నాం.

"—అయితే అక్కడ చేసేది వెజిటేరియన్ — అంటే వంకాయకూరా బెండకాయ వేపుడూ అనుకుంటున్నావేమిటి ! — కస్టర్డ్‌పుడ్డింగ్, కార్న్ పుడ్డింగు — జెల్లీలూ అవీ యూజ్ చేసి — అంతా అదోరకం; కన్‌ఫ్యూషన్ !! ఇంటికొచ్చి ములక్కాడల చారు చెయ్యడం మరిచిపోయి పప్పులో కాలెయ్యడం !—"

"ఏదయితే నేం, వంటేకదా ! మొత్తానికి పట్టిన పంతం మానేవు గాదు !" అన్నాను, ఆనందంలో కొట్టుకుపోతూ.


"—మరేం చెయ్యమంటావు ? మీ అందర్లాగా నేనూ ఏక్సిడెంటల్‌గా ఓ డిగ్రీ సంపాదించినా, దాంట్లోనే సేల్సుటాక్స్ ఆఫీసర్ పనీ, టుబాకో ఇనస్పెక్టర్ పనీ, హాండ్లూమ్ ఇన్స్‌పెక్టరు పనీ చేసే తెలివివుందని నాకెప్పుడూ అనిపించేది గాదు.— చదువులో పదివిందానికన్నా, నాకు మొదట్నించీ ఒచ్చిన శాస్త్రం గొప్పదని నా విశ్వాసం! ఇందులో బాగా కృషి చేసేను, ఇప్పటికి అయిదారు పుస్తకాలు రాశాను. 'ఇండియన్ స్టఫ్; అండ్ హౌ ఇటీజ్ కుక్డ్' అన్న పుస్తకం ఒకటి రాసేను. అందులో మన దేశవాళీ కాయగూరల్లోంచి ఎలాంటి పుడ్డింగ్స్ తయారు చెయ్యొచ్చో వుదహరిస్తూ వివరించేను. దాన్ని ఒక అమెరికన్ పబ్లిషర్ పాతికవేలకి కొనుక్కున్నాడు. ఆ పుస్తకం ఇండియాలో రిలీజ్ చెయ్యలేదింకాను—అమెరికన్స్ ఆ పుస్తకంలో సూత్రాల్ని రికగ్నైజ్ చేస్తే మన గోదారి కాలవగట్లంటే కాదు; పొలాలన్నిట్లోకూడా వంకాయలు పండించినా సరే, పొను రూపాయి చొప్పున పంపినాసరే, అమెరికన్ డిమాండ్ మీటవలేం..."

"పెళ్ళి చేసుకున్నావా ?"

"ఏమిటి చేసుకోడం ?—ఎంతసేపూ సినీమా పాటలు పాడుతాను; డేన్సులు చేస్తా; అల్లికలూ, కుట్లూ, చదువూ సంధ్యా అంటారేగాని నాకు వంట బాగా ఒచ్చునన్న పిల్ల తటస్థపడలేదు దానూ !— ఫర్ ఎగ్జాంపుల్ విసుగెత్తి, అమధ్య ఒక ప్రకటన వేసేను—బాబోయ్, నాకు చదువూ, సంధ్యా, కులం, భాషా, ఆఖరికి అందం వీట్లతో పనిలేదు; ఇంత అన్నం, వంకాయకూరా కొబ్బరికాయ పెరుగు పచ్చడీ చేసి పెట్టగల పిల్లకావాలి, అని !—హోల్ ఇండియాకి ఆరు అప్లికేషన్లు ఒచ్చాయి ! ఇద్దరు అరవ అమ్మాయిలూ, ఇద్దరు ఆంధ్రులూ, ఒక కన్నడం అమ్మాయీ, ఒక పంజాబీ ఆవిడా !"

నేను రమాదేవి వేపు చూశాను. ఎర్రగా అయిపోయింది ఆమె మొహం. తలదించేసుకుని, మళ్ళీ ఏమనుకుందో మామూలుగానే ఉందామని ప్రయత్నించింది.

మావాడు దంచేస్తునే వున్నాడు. "—పంజాబీఆవిడని ఢిల్లీలోనే చూసేను. ఏం లాభంలేదు. కన్నడం అమ్మాయిని మద్రాస్ రమ్మని, అక్కడికి వెళ్ళేను. అక్కడే అరవమ్మాయిల్నిద్దర్నీచూసేను. అఫ్‌కోర్స్ అరవ్వాళ్ళిద్దరోనూ ఒకామెకి మన వంట బాగా తెలును. మనవీ వాళ్ళవీ వంటలు ఒకటే నంటుందామె; అది రైటు కాదనుకో. కాని, తెలుగు



వాళ్ళ పులుసుకీ—అరవ్వాళ్ల సాంబారుకి
తెలుగు వాళ్ల పచ్చడికీ—అరవాళ్ల
చెట్నీకి, తేడాలు చాలా డిఫెరెంటుగా
ఆ అమ్మాయికి తెలుసు. అయ్యంగార్ల
పిల్ల. వైజాగ్‌లో ఆనర్స్ సగం చదివి
వాళ్ళ నాన్నగారి పోవడంవల్లమధ్యలో
మానేసిందిట. ఎంత అందంగా ఉందను
కున్నావ్! చదివి దీపం పెట్టొచ్చు
నన్న ఫ్రేజ్ పుట్టడాని కలాంటివాళ్ళే
కారణం.—ఐతే ఆ అమ్మాయి తెలుగు
గాని, ఇంగ్లీషు గాని కర్ణకఠోరంగా
వున్నాయి ... ఎలాగో భరించొచ్చు,
వేరే దారి లేకపోతేను—ఇహ నిన్న
నెల్లూర్లో ఒకమ్మాయిని చూసేను.
శ్రీహరి!—నెల్లూరు ములుగొలుకులు
తప్ప వేరే బియ్యమే ఉండవంటుంది—
దోసావకాయ పెట్టడం ఎలాగా అంటే
తెలీలేదు. రెడ్లమ్మాయి.—ఇంకేం
లేదబ్బాయ్—ఈ ఊళ్ళో ఒక కేండి
డేట్ ఉంది. ఆవిడ చూసి, నాకు తగిన
పిల్ల లేదనుకొని, ఢిల్లీ వెళ్ళిపోతాను.
లేకపోతే ఆ అయ్యంగార్ల పిల్లే నాకు
రాసిపెట్టుందో—!"

నేను గొంతుక సర్దుకున్నాను.
రమాదేవి వేపు చూశాను, ఎందుకేనా
మంచిదని. "చెయ్యమంటారా ?"
అన్నట్టు కళ్ళెగరేశాను. ఆమె
"పోదురూ" అన్నట్టు నవ్వింది. నాక్కా
వలసిందదే.

"నువ్వు వేశావన్నమాట ఐతే, ఆ
ఎడ్వర్టైజ్‌మెంట్ !"

"ఆఁ! నేనే. నువ్వు చూశావా ?"

"చూడ్డమేమిటి ఓ అమ్మాయిచేత
ఎప్లయ్ చేయించను."

"అలాగా ? అర్థంరాలేనా ?—
ఐతే నన్ను దృష్టిలో పెట్టుకొనుండవు."

"నిన్ను దృష్టిలో పెట్టుకోలేదనుకో,
ఐనా అర్థంరాలే. నువ్వుకూడా అర్థ
డివే."

మళ్ళీ రమాదేవివేపు చూశాను.
ఆమె అలా సిగ్గుపడ్డం నాకు చాలా
ఆహ్లాదాన్ని కలిగించింది. కొంచెం
వినోదంకూడా.

"సరే చూద్దాం. ఆవిడకి పదిహేను
నించి ఇరవైఅయిదు లోపుగా ఒస్తానని
వ్రాసేను" అన్నాడు రామనాథం.

"నా కదీ తెలుసు—ఆవిడ ఎవరో
కాదు — ఎదురుగా ఉన్నావిడే."

"వ్వాట్ !" అని పర్సుతీసి, అందులో
ఓ కాయితం బైటికి లాగి, "పి. రమ"
అన్నారు, మీరేనా ? మరి మీరు
బి.ఏ., బి.ఇడి. కదా, అవన్నీ అందులో
చెప్పలేదే !" అన్నాడు రామనాథం.

"అవన్నీ రాసుకోమని అందులో
లేదుగా !" అంది రమాదేవి. కంఠం
గురగురలాడి, మాట బోధపడలేదు.

"సో ! మీకు టైమివ్వకుండా
ఇంటర్వ్యూ చెయ్యబోవడం నాది
పొరపాటే ... ఆల్‌రైట్. సాయంత్రం
మీరు సిద్ధమేనా ? మీ యింటికి
భోజనాని కొస్తాం. అదే, నేనూ వీడూ
కలిసి !" అన్నాడు రామనాథం రమా
దేవితో.

రమాదేవి తల అంగీకరించింది.

"ఏమేం వండమంటావో చెప్పూ!"
అన్నాను. "ఏదైనాఫర్వాలేదు!" "అలా
అయితే వంట కుదరకేం జేస్తుంది ?"

"ఎందుక్కుదురుతుంది ?—ఒకవేళ
కుదిరినా అది కేవలం యాక్సిడెంటల్.
నిజంగా సబ్జక్ట్ తెలిసి వొండుతున్న
స్త్రీలు చాలా తక్కువ భాయ్. కుది
రితే యాక్సిడెంట్, కుదరకపోతే
నేచురల్. అంతే—మాటవరసకి చారు
తీసుకో. ఆంధ్ర దేశంలో వున్న ఎనభై
లక్షల కుటుంబాల్లో రోజూ ఏపూట
కాపూట చేసేది ఎక్స్పెరిమెంట్ అం
నంటావా-కాదంటావా ?"

"దుష్టుడా !"అన్నాను. కాని, ఏది
నిజంలాగే వుందా వాక్యం.

"ఇంతకీ ఆయన కోసం యేం
వండాలో నాకు తెలుసులెండి—
వంకాయ కూరా, కొబ్బరికాయ
పెరుగుపచ్చడీ, ములక్కాడల చారూ"
అంది రమాదేవి ధైర్యంగా, సిగ్గుపడు
తూనే.

"కరెక్ట్. అవే చెయ్యండి, చూద్దాం
... వంకాయకూరైతేమాత్రం అంత
తేలికనుకోకండి !"

రమాదేవి యిప్పట్నించే వండే
స్తుందా అన్నంత తొందరగా లేచి, తడ
బడే అడుగుల్తో వెళ్ళింది. రామనాథం
ప్రగల్భంగా నవ్వాడు. "పేపర్ ఈజీగా
యిచ్చేసినట్టున్నావురా !" అన్నాను.

"పేపర్ ఈజీ అయినా వేల్యుయేషన్
స్ట్రిక్ట్‌గానే ఉంటుందోయ్ ... రికమెం
డేషన్లూ అవీ పనిచెయ్యవ్" అన్నాడు
రామనాథం.

□□□